క్లుప్తంగా

నేడు ఆధ్యాత్మిక దినోత్సవం

ఆలేరురూరల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఉన్న సోమేశ్వరాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలంగాణ ధూపదీప నైవేద్య పథకం అర్చకుల సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ శర్మ తెలిపారు. సోమేశ్వరాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవ ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో చందోజు శివకుమారాచార్యులు, చలివేదుల రాజేశ్వర శర్మ, నిమ్మల అమలేశ్వర్‌శర్మ, నారాయణ, మణికంఠశర్మ, తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

బీబీనగర్: మండలంలోని మక్తా అనంతారం వద్ద బునాదిగాని కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను మంగళవారం తొలగించారు. మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గుర్రపుడెక్కను తొలగించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ కన్వీనర్‌గా బాలరాజు


బాలరాజు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ కన్వీనర్ గా పట్టణానికి చెందిన తాడూ రి బాలరాజును నియమిస్తూ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ గౌడ్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కాటేపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా రమేష్

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పచ్చిమట్ల రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పచ్చిమట్ల అమరేందర్‌గౌడ్, డైరెక్టర్లుగా పచ్చిమట్ల ముత్తయ్య, మల్లేష్, సాయికుమార్, అంజయ్య, రమేష్, వెంకటయ్య, బాబులు ఏకగ్రీవంగా ఎంపికై య్యారు. కార్యక్రమంలో గునుగుండ్ల శ్రీహరి, పచ్చిమట్ల మదార్‌గౌడ్, సత్తయ్య, మనోజ్, రాజు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అధ్యాపకులు

యాదగిరిగుట్ట: కాంట్రాక్టు అధ్యాపకులుగా ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయడానికి హర్షిస్తూ యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాజు, రాంబాబు, క్రిష్టయ్య, కళాశాల అధ్యాపకులు రమేష్, హైమవతి, బలరాం, సుబలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంగళవారం సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లతారాజేష్, ఉప సర్పంచ్ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ


గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు మంగళవారం ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో విజయ్, ప్రవీణ్‌కుమార్, దేవావర, బురాన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండల కేంద్రానికి తాళ్లూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు పీఆర్ ఫౌండేషన్ సహకారంతో రూ. 10 వేలు, బీజేపీ నాయకులు ఏలే చంద్రశేఖర్ రూ.3 వేలు, వార్డు సభ్యుడు దోగిపర్తి సంతోష్ 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సుదర్శన్, హరిబాబు, సంతోష్ , రాజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మండలంలోని నాతాల్లగూడెంలో పొట్టోళ్ల ఎల్లస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ సహ కారంతో రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ, బాలేశ్వర్, పార్వతమ్మ, భాస్కర్, వీరమల్లయ్య, సైదులు, రామ నర్సింహ పాల్గొన్నారు. మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వేముల రామయ్య మృతిచెందాడు. వారి కుటుంబానికి సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

విద్యతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు


భువనగిరి : డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి


బొమ్మలరామారం : విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న జెడ్పీ చైర్మన్


ఆలేరురూరల్ : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత


రామన్నపేట : విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రి

భువనగిరి: విద్యతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పూర్తయిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఈఓ కె. నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వడపర్తి గ్రామంలో జరిగిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. బోయవాడలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ రేణుక పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో..

మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ పల్లె గోవర్ధన్‌రెడ్డి, హెచ్‌ఓడి రవి కృష్ణ, రాజీవ్, ఇస్మాయిల్, మహేష్, పావని, నాగరాజు, ప్రియాంక, భానుసుధ, శిరీష, అనిత, అనిత, మౌనిక, ఏఓ సునిత, రవీందర్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధే లక్ష్యం : ప్రభుత్వ విప్

ఆలేరురూరల్: మన ఊరు–మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఆలేరు మండలం శారాజిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.16.40లక్షలతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను మంగళవారం నిర్వహించిన విద్య దినోత్సవంలో భాగంగా ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, నోట్‌బుక్స్, రాగిజావ, డెస్క్ బెంచీలు, టేబుల్స్, బెంచీలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ హేమంత్‌కుమార్, ఎంఈఓ కృష్ణ, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉప సర్పంచ్ కత్తి మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యకు బీఆర్‌ఎస్ సర్కార్‌తో జీవం

రాజాపేట: ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ విద్యకు బీఆర్‌ఎస్ సర్కార్ జీవం పోస్తోందని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. మంగళవారం రాజాపేట మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్య దినోత్సవంలో ఆమె పాల్గొని విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీపీ గోపగాని బాలమణి, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

బొమ్మలరామారం : కార్పొరేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని రామస్వామి తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆయన పాల్గొని మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నాగినేనిపల్లి జెడ్పీ హై స్కూల్‌లో రూ. 5లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల్ నర్సింహ, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సర్పంచ్ బట్కీరు బీరప్ప, కొండోజు ఆంజనేయులు, ఎంపీటీసీ పద్మ పాచ్యా నాయక్, భరత్, ఉపేందర్, బేధ్య నాయక్, పాష, స్వప్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని జనంపల్లి గ్రామంలో మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగం మరమ్మతులు చేపట్టిన ప్రాథమిక పాఠశాలనునాయన ప్రారంభించారు. విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్‌లు రేఖ యాదయ్య, గుత్తా నర్సింహా రెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, కోళ్ల స్వామి, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు డీఈ శివకుమార్, తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీధర్, ఏఈ వెంకటేశ్వర్లు, ఎస్‌ఎంసీ చైర్మన్ ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్, సందీప్‌కుమార్, మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

విద్యారంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం అన్నారు. మంగళవారం మండలవ్యాప్తంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ సర్పంచ్‌లు గోదాసు శిరీష, ముత్యాల సుజాత, యాదాసు కవిత, అప్పం లక్ష్మీనర్సు, పిట్ట క్రిష్టారెడ్డి, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, బడుగు రమేష్, గాదె పారిజాత, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీధర్ పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, వైస్ ఎంపీపీ బాథరాజు ఉమా బాలనర్సింహ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్ఎంసీ చైర్మన్ బీరప్ప, హెచ్‌ఎం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, దేవరాయ కుమార్, హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో విద్యార్థులకు వక్తృత్వ, డ్రాయింగ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, విజేతలకు సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మి బహుమతులను అందజేశారు.

బీబీనగర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బీబీనగర్, వెంకిర్యాల, చిన్నరావులపల్లి, గూడూరు, మక్తా అనంతారం, కొండమడుగు, భట్టుగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, లతరాజేష్, బాలమణి, ప్రధానోపాధ్యాయులు రాజరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

గుండాల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ తాండ్ర అమరావతి రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, ప్రజా ప్రతినిధులు చిందం వరలక్ష్మి, కుంచం సుశీల, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎస్ఎంసీ చైర్మన్ అబ్బాస్ పాల్గొన్నారు. జిల్లా ఉత్తమ సీఆర్‌పీగా ఎంపికైన దేవరబోయిన లింగయ్యను ఘనంగా సన్మానించారు.

చౌటుప్పల్ : తెలంగాణ దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ కైరంకొండ అశోక్ సన్మానించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని అంగడీబజార్‌లోని ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి, కౌన్సిలర్ కుమారస్వామి, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ కల్యాణ్, రమేష్, ప్రధానోపాధ్యాయుడు రాజిడి రవీందర్‌రెడ్డి, యాదమ్మ, ఉపాధ్యాయులు అరుణాదేవి, సౌజన్య, లలిత, ఉమారాణి, మోహనాచారి పాల్గొన్నారు.

మోటకొండూర్: మోటకొండూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, ఎంపీడీఓ వీరస్వామి, రఘురాంరెడ్డి, జ్యోతి, శైలజ, లీలావతి, భాగ్యలక్ష్మి, నవనీత, వినోద్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధనలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ బీమగాని రాములు అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవం కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికుల ధర్నా


పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిబ్బంది

బొమ్మలరామారం : తమ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మర్యాల గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నామన్నారు. కుటుంభ పోషణభారంగా మారిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో సంగి పెంటమ్మ, కొమ్ము బాల్‌రాజ్, కొండమడుగు మణెమ్మ, కోరబోయిన అండాలు, బాలయ్య, కీసర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్‌ను సంప్రదించగా గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం నిధులు మంజూరీ చేసినప్పుడే పంచాయతీ కార్మికుల వేతనాలు ఇస్తానని తెలిపారు.

యాదగిరిగుట్టలో వర్షం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి స్థానికులతో పాటు భక్తులు కాస్త ఉపశమనం పొందారు. మృగశిర కార్తె నుంచి ఎండలు తగ్గుముఖం పట్టి వర్షాలు పడుతాయనుకున్న జనానికి సూర్యుడు తన ఉగ్ర రూపాన్ని చూపెడుతున్నాడు. ఈ క్రమంలో సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలంతా ఉపశమనం పొందారు. భానుడి తాపం నుంచి బయటపడ్డారు. ఇక కొండ పైన కురిసిన వర్షంతో భక్తులు కొద్దిగా ఇబ్బందులు పడ్డారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు: మృగశిర కార్తె ప్రారంభమైన రెండు వారాల తర్వాత మంగళవారం సాయంత్రం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తారు వర్షం కురిసింది. దీంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా వానాకాలం వ్యవసాయ సాగుకు పనులు ప్రారంభించుకోవచ్చని పలువురు రైతులు ఆశాభావం వ్యకం చేస్తున్నారు.

పుస్తక పఠనంతో మేథోశక్తి పెంపొందుతుంది


భువనగిరి : పౌర పఠనాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి: పుస్తక పఠనంతోనే ప్రతిఒక్కరిలో మేథోశక్తి పెంపొందుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని 10వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీ కమ్యూనిటీ హాల్లో, 26వ వార్డు పరిధిలోని బహర్‌పేటలో జిల్లా గ్రంథాలయ సంస్థ, భువనగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర పఠనాలయాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ పఠనాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పఠనలయాలల్లో పుస్తకాల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు ప్రమోద్‌కుమార్, నర్సింహ, సెక్టోరియల్ అధికారి అండాలు, సుదీర్ తదితరులు ఉన్నారు.

పౌర పఠనాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం పురస్కరించుకుని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలో పౌర పఠనాలయాన్ని మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు విజయ, కళ్యాణ్‌చక్రవర్తి, కుమారస్వామి, లైబ్రేరియన్ తూటి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌లో ఏర్పాటు చేసిన పౌర పఠనాలయాన్ని మంగళవారం సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉప సర్పంచ్ బెజుగం రాజేశ్వర్ గుప్త ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలామణి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంఈఓ దామోద్, బాలయ్య, భద్రయ్య, పాండు, నాగరాజు, జంపయ్య పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

మోత్కూరు : ఈ నెల 26న నిర్వహించనున్న తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని మోత్కూరు మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహ్మారెడ్డి కోరారు. మంగళవారం 11వ వార్డు బీఆర్ఎస్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సూదగాని వెంకన్న, మొరిగాల రాజయ్య, అన్నెపు మురళీ, శ్రీనివాస్, అశోక్, మహేష్, దశరథ, చంద్రయ్య, రాము, కనక సేన పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గడువు పొడిగించాలని వినతి

గుండాల : బీసీలకు ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సమితీ సభ్యుడు ఆదిసాయిలు, నాయకులు స్వామి, చంద్రయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

వరిసాగులో విత్తన ఎంపిక ముఖ్యం

ఆత్మకూరు(ఎం): వరిసాగులో విత్తన ఎంపిక ముఖ్యమని వ్యవసాయ శాఖ మండల అధికారి ఎన్. శిల్ప అన్నారు. మంగళవారం మండలంలోని కూరెల్ల క్లస్టర్ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏరువాక్ల శాస్త్రవేతలు మధుశేఖర్, డాక్టర్ అనిల్, ఏఈఓ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం, బీబీనగర్, రాఘవాపురం గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఏడీఏ నీలిమ మంగళవారం తనిఖీలు చేశారు. ఆమె వెంట ఏఓ దీప్తి, ఏఈఓలు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని హనుమాన్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయించాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, చైర్మన్ వెన్‌రెడ్డి రాజులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కామిశెట్టి శైలజభాస్కర్, శ్రీధర్‌బాబు, బాబాషరీఫ్, స్థానికులు తడక చంద్రకిరణ్, రామచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, ముత్యాలు, మురళి, కిరణ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ పాషా, సురేష్, దేవయ్య స్వామి,కృష్ణ, బాలరాజు, గోద్దేటి యాదగిరి, బాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువు

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువయ్యాయని కాంగ్రెస్ మండల కో కన్వీనర్ బద్దం సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని సంగెం ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విద్యా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేసరి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, ప్రధానోపాధ్యాయులు దామోదర్ పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు అందజేత

మోత్కూరు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ నాయకుడు వై.తారక్‌నాథ్ వర్ధంతిని మంగళవారం మోత్కూరు ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు పండ్లు, చాక్లెట్స్, పలకలు, కంపాక్స్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎస్‌యూహెచ్‌సీ నాయకులు యోగానంద్, హరీష్ పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

మోత్కూరు : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా భూమి సామాజిక గౌరవం అనే అంశంపై బుధవారం భువనగిరిలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మోత్కూరు మండల కార్యదర్శి మెతుకు అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేకుల షెడ్డు తొలగింపు

రాజాపేట : మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రేకుల షెడ్డుపై సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో షెడ్డును తొలగించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పదో వార్డులో ఆయన పర్యటించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనవెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మోటె ర జిత రాజు, పెద్దల చక్రపాణి, గుండు మధు, సయ్యద్ అజ్జు, బాలయ్యగౌడ్, చంద్రంయాదవ్, సీత వెంకటేశం, మల్లేశ్, సీత శ్రవన్, యాదగిరి, శ్రీను, దశరథ, నర్సింహ, ప్రభాకరాచారి, కిరణ్ పాల్గొన్నారు.

భూదాన భూములను పరిరక్షించాలి


నియామకపత్రాన్ని అందజేస్తున్న శంకర్‌నాయక్

భూదాన్‌పోచంపల్లి : భూదాన భూములను పరిరక్షించాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని వినోబాభావే మందిరంలో పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన సర్వోదయ మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోదయ మండలి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా రచ్చ బాలకృష్ణ, కో కన్వీనర్‌గా బైరు సతీష్, కౌన్సిల్ సభ్యులుగా మూశం శివ, మిర్యాల కృష్ణమూర్తి, డబ్బీకార్ కాశీనాథ్, గుర్రం వేణు, వడ్డేపల్లి ధనుంజయ్య, పానమోని కృష్ణ, సయ్యద్ సాధిక్, చేరాల లింగస్వామి, ఉడుగు భిక్షపతి, సురేందర్‌రెడ్డి, కొలను బాల్‌రెడ్డి, చెక్క నర్సింహ, గుర్రం కాశీనాథ్, సూరెపల్లి రామేశ్వర్, భారత భూషణ్ ఎన్నికయ్యారు. అనంతరం శంకర్‌నాయక్ చేతుల మీదుగా కన్వీనర్‌గా ఎన్నికైన రచ్చ బాలకృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

అడ్డగూడూరు : మండకేంద్రంతో పాటు లక్ష్మీదేవికాల్వ, ధర్మారం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ దశరథనాయక్, ఏఎస్ఐ భిక్షంగౌడ్ మంగళవారం పరిశీలించారు. వారి వెంట ఆయా గ్రామాల బీఎల్‌ఓలు మేకల యాదగిరి , దాసరి వీరన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి


బొమ్మలరామారం : వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : ఏకకాలంలో లక్ష రూపాయల లోపు పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు గౌడ్, నాయకులు మంగ నర్సింహులు, బబ్బూరి పోశెట్టి, దయ్యాల నర్సింహా, అంబటి సురేందర్ రెడ్డి, వడ్డెబోయిన వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పంట రుణాలను మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. తహసీల్దారు పద్మ సుందరికి వినతి పత్రం అందజేశారు. పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం లక్ష్మయ్య, గుల్లని మల్లేష్, గూదే ఎల్లయ్య, నరేష్, మల్లేష్, ముక్కెర్ల పున్నమ్మ, బోదాసు నర్సమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని జూలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునిల్, ఇటికాల దేవేందర్, సందెల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, శంకర్, పెద్దల శ్రీను, కరగల్ల కుమార్, స్వామి, భిక్షపతి, యాదగిరి, జంగయ్య, జహంగీర్, సంజీవ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగడీబజార్ ప్రాథమిక పాఠశాలకు అవార్డు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో మోత్కూరు మండల కేంద్రంలోని అంగడీ బజార్ ప్రాథమిక పాఠశాలకు ఉత్తమ అభివృద్ధి పాఠశాల అవార్డును అందజేశారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి చేతుల మీదుగా ఎస్‌ఎంసీ చైర్మన్ దండ కల్యాణ్ అవార్డు అందుకున్నారు.

'ఉపా' కేసులను ఎత్తివేయాలి

ఆలేరురూరల్ : ఉపా కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులపై ఉపా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మండలంలోని కొలనుపాకలో మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కళ్ల గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య, రాందాస్ పాల్గొన్నారు.